విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

చంద్రబాబు రోడ్‌షో ఏర్పాట్లు పరిశీలించిన కొనకళ్ల

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 13వ తేదీన టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రోడుషో పాల్గొనే ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ బుధవారం పరిశీలించారు. స్థానిక నెహ్రుచౌక్‌లో కొనకళ్ళ, రావిలు మాట్లాడుతూ గుడివాడలో ఈ నెల 13వ తేది సాయంత్రం 5 గంటలకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు **ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి** అనే కార్యక్రమంలో భాగంగా గుడివాడకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, తెలుగుయువత నియోజవర్గ అధ్యక్షుడు గోవాడ శివా, నాయకులు కొడాలి రామరాజు, కంచర్ల సుధాకార్, ముళ్ళపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమాజ చైతన్యం కోసం పరితపించిన ప్రభాకరరావు

విశాలాంధ్ర-గూడూరు: కళాకారుడిగా బాల భాస్కర వివర్స్ సొసైటీ మేనేజర్‌గా, గ్రామ అభివృద్ధి కోసం సమాజాన్ని చైతన్యం చేయడం కోసం పరితపించిన వ్యక్తి కప్పలదొడ్డి మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ యక్కల ప్రభాకరరావు అని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కట్టా హేమ సుందరరావు పేర్కొన్నారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో పేరిశెట్టి ఉమాకాంతం అధ్యక్షతన యక్కల ప్రభాకరరావు సంతాప సభ జరిగింది. తొలుత పార్టీ శ్రేణులు యక్కల ప్రభాకరరావు ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్, రైతుసంఘం జిల్లా నాయకులు వెలగపూడి ఆజాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ, కామ్రేడ్ యక్కల ప్రభాకరరావు, కప్పలదొడ్డి సర్పంచ్‌గా రెండుసార్లు చేసిన కాలంలో కమ్యూనిస్టు ఆలోచనలతో మనిషికి కావాల్సిన మంచినీరు, విద్య మరియు వైద్యం అందించారని అన్నారు. ఆయన సర్పంచిగా పనిచేసిన హయాంలో గ్రామంలో రక్షిత మంచినీటి పథకాన్ని భగత్‌సింగ్ కాలనీ నిర్మాణానికి ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. కప్పలదొడ్డి గ్రామంలో యువజన సంఘం స్థాపించిన నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయిలో అనేక పదవుల్లో పనిచేశారని పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి హై స్కూల్ స్థాయికి తీసుకువెళ్లేందుకు బాల భాస్కర వేవర్స్ సొసైటీ నుండి చేనేత కార్మికులు, బోర్డు నెంబర్ల సహకారంతో 60 సెంట్లు స్థలం కేటాయించారని, అలాగే ప్రాథమిక హెల్త్ సెంటర్ నిర్మాణానికి స్థలం కేటాయించి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించారని, కానీ ఈనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల మీద ఓటు బ్యాంకు ప్రేమ తప్ప నిజమైన ప్రేమ లేదని గుర్తు చేశారు. ముఖ్యంగా సహకార సంఘం చేనేత వస్త్రాల అమ్మకాలకు రిబేటు, కార్మికులకు త్రిఫ్ట్ పండ్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. పావలా వడ్డీ పథకం అమలు చేయడంతో కార్మికులకు వడ్డీభారం తగ్గి నిరంతరం పని కల్పించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా ఇంచార్జ్ కార్యదర్శి టీ తాతయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి దగాని సంగీతరావు, బందరు నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, పెడన పట్టణ కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరిశెట్టి మధుసూదన్‌రావు తదితరులు ప్రభాకరరావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు ప్రజానాట్యమండలి కళాకారులు నాయకులు పాడిన విప్లవ గీతాలు ఆహుతులను ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ పెడన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శం కావాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : భారత మాజీ ఉప ప్రధాని, సమతవాధి బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి మహోత్సవం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, వైసిపి యువనాయకుడు పేర్ని కిట్టు, తదితర అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులతో కలసి బుధవారం స్థానిక మలకపట్నంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్వో వివిధ శాఖల అధికారులు సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి సమాజానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఈనేళ్ల పాటు స్మరించుకుంటున్నామంటే ఆయన గొప్పతనం మనకు అర్ధమవుతుందని అన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నప్పుడు మనకు కూడా సమాజానికి సేవ చేయాలనే ఆలోచన కలుగుతుందన్నారు. ఏఎస్పీ రామాంజనేయులు సమావేశంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ సమావేశంలో ఎస్.సి కార్పొరేషన్ ఈడీ చంద్రలీలా, బిసి కార్పొరేషన్ ఈడీ ఎ. శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు కార్యాలయంలో..

బాబు జగజ్జీవన్ రామ్ 115 వ జయంతి మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ రావు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

బీసీల సమస్యలపై పోరాడుతా

విశాలాంధ్ర-మచిలీపట్నం : బీసీలను అన్ని విధాల ఎదిగేలా కృషి చేస్తానన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు పోలగాని లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం స్థానిక రామా నాయుడుపేట సెంటర్లోని ఇమేజ్ ఫ్లెక్సీ వద్దకు విచ్చేసిన సందర్భంగా ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాగా వెంగళరావు యాదవ్, జిల్లా అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ లు నన్ను నమ్మి జిల్లా ఉపాధ్యక్షులుగా పదవి అప్పచెప్పినందుకుగాను నిరంతరం బీసీల సమస్యలపై పోరాడుతూ అణగారిన, అట్టడుగునా ఉన్న మా బీసీ కులాలకు అండగా ఉంటానని ఆయన విన్నవించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో నా వంతు కృషి చేస్తున్నానని, అలాగే రానున్న రోజుల్లో పెద్దల ఆలోచన ప్రకారం వారి సహాయ సహకారాలతో బీసీ సంక్షేమ సంఘం తరపున ఒక చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసే ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ట్రస్ట్ ద్వారా బీసీ సోదరి సోదరీమణుల్లో అవసరాలకు తగ్గట్లుగా వారికి ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొంతమంది బీసీ లో నీ వ్యక్తులకు ఆర్థిక చేయూత అందించడం జరిగిందన్నారు. అలాగే కులాలను సమైక్యతతో కలుపుకుంటూ ముందుకు సాగుతానని ఆయన వెల్లడించారు.

బ్యాటరీ దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-చల్లపల్లి: చిల్లర దొంగతనాలకు అలవాటుపడి బ్యాటరీని దొంగిలిస్తూ పట్టుబడ్డాడు. చల్లపల్లి ఎస్ఐ సిహెచ్. చినబాబు తెలిపిన వివరాల ప్రకారం, స్థానిక నడకుదురు రోడ్లోని కొక్కిలిగడ్డ వరప్రసాద్ ట్రాక్టర్ షెడ్లో బుధవారం ఉదయం మండ్రు తంగవేలు అనే చిల్లర దొంగతనాలు చేసే వ్యక్తి బ్యాటరీ దొంగిలించి పారిపోయేందుకు ప్రయత్నించగా, ట్రాక్టర్ షెడ్ యజమాని పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి వెళ్లి తంగవేలును అదుపులోకి తీసుకుని యజమాని ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశారు. నిందితుడు గతంలోనూ మోటార్సైకిల్ చోరీకేసులో అరెస్ట్ అయ్యాడు. చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న నిందితునిపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎవరైనా అనుమానంగా సంచరిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

'అమ్మ'నామస్మరణ ముక్తికి మార్గం.. : కంభంపాటి

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్యాచార్యుల ఇలవేల్పైన గంగ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం సాయంత్రం ఏపీఆర్జేసీ విశ్రాంత ప్రధాన ఆచార్యులు (విజయవాడ) డాక్టర్ కంభంపాటి రామ్మూర్తి చైత్రమాస పూర్ణిమ విశిష్టత పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్యాత్మికంగాప్రసంగిస్తూ అమ్మ పాదాలేముక్తిమార్గమని సూచించారు. సాంస్కృతి సాంప్రదాయాలకు మూలమైన లలితా సహస్రనామాలపై అనర్గళంగా ప్రసంగించి వాటి వైశిష్ట్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన దంపతులను దేవాలయ కమిటీ సభ్యులు కావూరి భానుమూర్తి, పసుమర్తి నారాయణమూర్తి, డాక్టర్ల ఏలేశ్వరపు హనుమంతరావు, డాక్టర్ వేదాంతం రాధేశ్యాం నూతన వస్త్రాలు, శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి, పెదపూడి, బార్లపూడి తదితర ప్రాంతాల నుంచి పలువురు విచ్చేశారు.

జగజ్జీవన్ రామ్ సేవలు నిరుపమానం.. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్.

విశాలాంధ్ర-కూచిపూడి : అట్టడుగువర్గాల అభ్యున్నతికి, అడగాలిన వర్గాల సమాన హక్కుల కోసం భారత దేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ చేసిన పోరాటాలు నిరూపమానమని పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ కొనియాడారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రులో బుధవారం నిర్వహించిన ఆయన 116వ జయంతి వేడుకలలో పాల్గొని విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జడ్పిటిసి రాజులపాటి పార్వతి, సర్పంచులు కైతేపల్లి అన్నామణి(పెడసనగల్లు), మట్టా ఇందిర(భట్లపెనుమర్రు), తదితరులతోపాటు స్థానిక నాయకులు పలువురు పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం మండలంలో గూడపాడు, భట్లపెనుమర్రు, చినముత్తేవి, పెదముత్తేవి, కోసూరు, కాజ, మొవ్వ తదితర ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తవర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, మచిలీపట్నం పార్లమెంటు ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు అయ్యంకి ఆనంద్, వీరంకి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నసామారాధనలో ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర - కూచిపూడి : మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామంలో నిర్వహించిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్‌కుమార్, పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా వేరువేరుగా తమ వర్గీయాలతో హాజరై కళ్యాణ వేడుకలను తిలకిచారు. ఆ దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్, కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షులు అయిన భట్ల పెనుమర్తి వెంకట రామ శేష సాయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల అనంతరం 1500 మందికి పైగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ మట్టా ఇందిర, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం, వైసీపీ నాయకుడు కొడమంచిలినాంచారయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు చలసాని శ్రీనివాసరావు, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, గొట్టిపాటి శివరాం ప్రసాద్, షేక్ మౌలాలి, చలసాని రవీంద్ర, గొట్టిపాటి రేఖా వరప్రసాద్, గొట్టిపాటి అరవింద్,చలసాని రవీంద్ర పాల్గొన్నారు.

కాజల్ అగర్వాల్ గెస్ట్ గా సూపర్ క్వీన్ 2

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుంది. సూపర్ క్వీన్ 2, ఏప్రిల్ 16 నుంచి ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, మీ జీ తెలుగులో. ఈ సీజన్లో విద్యుల్లేఖ రామన్, లిఖిత మూర్తి, మౌనిక యాదవ్, ఎస్తర్, ప్రియాంక, సుస్మిత, పవిత్ర, ప్రశాంతి, సుహాసిని వంటి బుల్లితెర నటీమణులతోపాటు తన డ్యాన్స్తో అభిమానులను సంపాదించుకున్న కండక్టర్ ఝాన్సీ కిరీటం కోసం పోటీపడనుంది.

ఫ్రీ ఫైర్ ఆటలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఫ్రీ ఫైర్ ఆట విషయమై ఇద్దరు యువకుల మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలి వానల మారి ఇరువర్గాల మధ్య ఘర్షణగా మారిన సంఘటన గత రాత్రి చిలకలపూడి సెంటర్లో చోటుచేసుకుంది. చిలకలపూడి సిఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాలు ప్రకారం మచిలీపట్నానికి, గోపువానిపాలెంకు చెందిన యువకుల ఫ్రీ ఫైర్ ఆట విషయమై మచిలీపట్నానికి చెందిన యువకుడు పై గోపువానిపాలెం కు చెందిన యువకులు స్థానిక చిలకలపూడి సెంటర్లో గొడవ పడగా బాధితుడికి బంధువైన వ్యక్తి పాలవిక్రయానికి అదే సెంటర్ కు వచ్చి వెళుతుండగా బాధితుడు జరిగిన విషయం అతను దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీంతో గోపవానిపాలెం కు చెందిన యువకులకు సర్ది చెప్పే విషయమై యువకులు ఇతను పై చేయి చేసుకోవడంతో తలకు గాయం అయింది. దీంతో సదరు వ్యక్తికి సంబంధించిన వ్యక్తులు కొందరు మచిలీపట్నంలో సినిమా చూసేందుకు వెళుతుండగా ఈ గొడవ విషయమై వారు కలగ చేసుకోవడంతో ఇరువర్గాల మధ్య జరుగుతున్న సంఘటన తో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉధృతంగా మారింది. దీంతో హుటాహుటిన సమాచారం అందుకున్న చిలకలపూడి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెల్లా చెదురు చేశారు. గోపు వాని పాలానికి చెందిన కొందరు వ్యక్తులు పోలీసులపై గొడవకు తిరగటం కూడా జరిగింది. గొడవ అయిన తర్వాత అందులోని కొంతమంది యువకులు థియేటర్కు చేరుకోవడం జరిగింది. సంఘటనకు సంబంధించిన వ్యక్తులను థియేటర్ కి వెళ్లి పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగింది. చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దావులూరి వీరభద్రరావుకు సంగీత సాహిత్య రత్న బిరుదు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ప్రసిద్ధ కీబోర్డ్ విద్వాంసులు దావులూరి వీరభద్రరావుకు హిందుస్థాని,కర్ణాట సంగీత విద్వాంసులు వలివేటి వెంకట లక్ష్మీనరసింహ పురస్కారం,సంగీత సాహిత్య రత్న బిరుదులు ప్రదానం జరిగింది. వివిఎల్ఎన్ 78వ జయంత్యుత్సవములు మూడు రోజులపాటు ఘంటసాల సంగీత నృత్య కళాశాలలో వైభవంగా జరిగాయి. మూడవరోజు బుధవారం సాయంత్రం వివిఎల్ఎన్ వారి శిష్య బృందం పి శ్రీనివాసులు, ఊకోటి శ్రీనివాస్,ఆర్ ఓ ఎస్ పి,రాంబాబు,పి రాజేంద్రప్రసాద్,బి రాధాకృష్ణ,రవికిరణ్,జయ చంద్ర,కృష్ణంరాజు తదితరులు గురువును స్మరించుకుంటూ సభక్తి పూర్వకంగా పురస్కారాన్ని, బిరుదుని వీరభద్రరావుకు ప్రదానం చేశారు. దావులూరి వెంకట మనసిజ వయోలిన్ వాదనం అభినందనీయంగా సంగీత శ్రోతల కరతాళ ధ్వనులందుకుంటూ సాగింది. హంసధ్వని రాగంలో వాతాపి గణపతిం భజే కీర్తనతో ప్రారంభించి వరుసగా కీరవాణిలో అంబవాణి,ఖమాసలో బ్రోచేవారెవరురా, అన్నమయ్య సంకీర్తనలు చక్కని తల్లికి ఛాంగుభళా, రామదాసు కీర్తన పలుకే బంగారమాయెనా వంటి పలు అంశాలను శృతిలయలను చక్కగా పోషించుకుంటూ తన కృషిని ప్రకటితం చేస్తూ వాయించి వినిపించింది. అనంతరం వలివేటి వేంకట శివరామకృష్ణమూర్తి రచించి, సంగీత కూర్పు చేసిన సంక్షిప్త రామాయణాన్ని వలివేటి హృద్యంగా గానం చేసి వినిపించారు. మూడు రోజుల కార్యక్రమ పర్యవేక్షణ వలివేటి వేంకట శివరామకృష్ణమూర్తి చేశారు.

యుజీఈటీ 2023 కోసం కొమెడ్ కె యుని-గేజ్ ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొమెడ్ కె యుజీఈటీ, యుని-గేజ్ ప్రవేశ పరీక్షలు మే 28 ఆదివారం జరుగనున్నాయి. దాదాపు 150 ఇంజినీరింగ్ కళాశాలలు, 50కి పైగా సుప్రసిద్ధ ప్రైవేట్, డీమ్డ్ యూనివర్శిటీలలో ప్రవేశాల కోసం ఉమ్మడి పరీక్షగా దీనిని నిర్వహించనున్నారు. ఈ ప్రవేశ పరీక్షలు కర్నాటక అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీస్ అసోసియేషన్, యుని-గేజ్ సభ్య యూనివర్శిటీలలో బీఈ, బీటెక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో దేశవ్యాప్తంగా 150 నగరాలలో 400కు పైగా టెస్ట్ కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ఈ పరీక్షల కోసం ఒక లక్ష మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని అంచనా. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లోఏప్రిల్ 24 వరకూ దీని కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

క్రాష్ సేఫ్టీలో పూర్తిగా 5 స్టార్స్ స్కోర్ చేసిన స్కోడా స్లావియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల నిర్వహించిన గ్లోబల్ న్యూ కార్ అసెస్మెంట్ ప్రోగ్రామ్ క్రాష్ టెస్ట్ లో స్లావియా సెడాన్ పూర్తి 5-స్టార్లను స్కోర్ చేయడంతో స్కోడా ఆటో ఇండియా భద్రత, క్రాష్ విలువైన పరాక్రమం పెరుగుతూనే ఉంది. ఇది గ్లోబల్ ఎన్సీఏపీ ద్వారా ఇప్పటివరకు పరీక్షించబడిన అత్యంత సురక్షితమైన కారుగా స్లావియాను చేసింది. స్లావియా నిర్దేశించిన భద్రతా ప్రమాణాలపై స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రో సోల్క్ మాట్లాడుతూ, కస్టమర్ల భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేదని అన్నారు. 5-స్టార్ సురక్షిత కార్ల యొక్క పూర్తి పరీక్షించిన శ్రేణిని కలిగి ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వ్యాపారి దివస్ తాజా ఎడిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌గా అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్, తన సభ్యులకు పొదుపు, లాభాలను వేగవంతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన 'వ్యాపారి దివస్'ని ప్రారంభించామని ప్రకటించింది. ఈనెల మూడు నుంచి 9వ తేదీ వరకు లైవ్ అవుతోంది. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ స్టోర్‌లు, ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, మొబైల్ అప్లికేషన్‌లలో స్టేపుల్స్, పర్సనల్, హోమ్ కేర్, ఫుడ్, పానీయాలతో సహా అనేక వర్గాలలో అద్భుతమైన డీల్‌లను అందిస్తుంది.

దళితులకు ఏం చేశారు : శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దళితులపై దాడులు,హత్యలు తప్పా జగన్ ఏం చేశారని జగన్ మా భవిష్యత్తు అనుకోవాలని జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడ శ్రావణ్ కుమార్ ఎద్దేవ చేశారు. బుధవారం గాంధీనగర్‌లోని వారి కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం జగనన్నకు చెప్పుకుందాం..జగనన్నే భవిష్యత్ కార్యక్రమం చేపట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఈ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏమి చేసిందని జగనన్న మా భవిష్యత్ అంటున్నారని ప్రశ్నించారు. ఇటువంటి కార్యాక్రమాలు చేపట్టడానికి సిగ్గుండాలి అన్నారు. గత మూడు శతాబ్దాలుగా నవీన్ పట్నాయక్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలపై వీధి పోరాటాలు, న్యాయపోరాటాలు మా పార్టీ మాత్రమే చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పరసా సురేష్, వై.కొండలరావు, పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ల జీవో సవరణపై ఏపీయూడబ్ల్యూజే అభిప్రాయసేకరణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సమాచారశాఖ అక్రిడిటేషన్ కు సంబంధించి 2019 నిబంధనలు సవరిస్తూ జారీ చేసిన జీవో ఎంఎస్ 38 లోని వివిధ క్లాజులపై సహేతుకతను పరిశీలిస్తూ ప్రెస్ క్లబ్ లో బుధవారం అభిప్రాయ సేకరణ జరిపారు. ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు,ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర గౌరవ సలహాదారులు అంబటి ఆంజనేయులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన్, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబరు ఎస్.కె.బాబు ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ జరిగింది.ఈ కార్యక్రమంలో సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రమణారెడ్డి, ఫోటో జర్నలిస్టు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ సాంబశివరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు దారం వెంకటేశ్వరరావు, జి రామారావు, దాసరి నాగరాజు, యూనియన్ కోశాధికారి బీవీ శ్రీనివాస రావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఆర్ వసంత్,ఉపాధ్యక్షులు ఎం.మురళీకృష్ణ , సామ్నా నగర అధ్యక్షులు ఎంవీ సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ మెంబరు జి రఘురాం తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

కొమ్మారెడ్డిలో బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి

విశాలాంధ్ర-బంటుమిల్లి : స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జగజ్జీవన్‌రావమ్ 115 జయంతిని స్థానిక కొమ్మారెడ్డి టాలెంట్ హైస్కులులో బుధవారం ఘనంగా నిర్వహించారు తొలుత పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ విద్యార్థులతో కలసిబాబు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఫీనో బ్యాంకింగ్ సేవలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇక గడప వద్దకే బ్యాంకు సేవలు లభిస్తున్నాయి అది కేవలం ఫీనో బ్యాంక్ ద్వారనే సాధ్యం మీరు చిన్న ఫోన్ చేస్తే చాలు మీ వద్దకు స్థానికంగా ఉండే ఏజెంట్ మీదగ్గరకు వస్తారని బ్యాంకు విత్ డ్రానుండి డిపాజిట్, పొదుపుతో సహ ఐదు నిమిషాల్లో చేయవచ్చునని ఫినో బ్యాంక్ పశ్చిమ,దక్షిణ హిమాన్షు మిశ్రా అన్నారు.ట్రైమ్ హస్పటల్ ట్రైమ్ హస్పటల్ వద్ద అశోక్ నగర్ కెనరా బ్యాంక్ పైన నూతనంగా ఫినో బ్యాంక్ బ్రాంచ్ ను జోనల్ హెడ్ ఇనాయతుల్లా ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటిఎమ్ సేవలు,పొదుపు ఖాతాలు,సంక్షేమ చెల్లింపులు,రైతు బంధు,వితంతువుపెన్షన్లు,వృద్ధప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, మొబైల్ రిచార్జ్,కరెంట్ బిల్లుల,ఇంటిపన్నులు మొదలనవి తెలిక పద్ధతుల్లో ఇంటివద్దే సేవలు లభిస్తాయని అన్నారు. కేవలం ఆధార్ ద్వారనే ఎకౌంట్ ఐదు నిమిషాల్లో చేసుకోని స్పాట్ లోనే ఏటిమ్ కార్డుపొంద వచ్చునని తెలిపారు.ఐదు వరకు ఉచిత విత్ డ్రావేల్స్,రెండు లక్షల ప్రమాధ భీమా సౌకర్యం సంవత్సరానికి 450 రుపాయల తోనే ఈ సేవలు అన్ని లభిస్తాయన్నారు

పేపర్ క్విల్లింగ్ ఆర్టిస్ట్ మేడా రజనికి జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నగరంలోని అయ్యప్పనగర్ కి చెందిన పేపర్ క్విల్లింగ్ ఆర్టిస్ట్ మేడా రజని ప్రతిభ కళ ఔన్నత్యానికి తాను చేస్తున్న కృషికి తెలుగు వెలుగు సాహితీవేదిక సంస్థ ఉగాది లిమహోనందిలి జాతీయ పురస్కారం అందించిందని మేడా రజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పేపర్ క్విల్లింగ్‌క్రియేటివ్ క్రాఫ్ట్, ఓరిగామి ఆర్ట్ కి పునరుజ్జీవనం కల్పించేందుకు గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న కృషికి దక్కిన అరుదైన గౌరవమనీ ఈ జాతీయ స్థాయి ఉగాది లిమహోనందిలి అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు . ఈ ప్రోత్సాహంతో మున్ముందు మరిన్ని మంచి కార్యక్రమాలు చేసేందుకు కృషిచేస్తానన్నారు.

పెన్షనర్లలో తీవ్ర అసంతృప్తి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉందని, వారి సమస్యలన్నీ గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయని కనీసం నెలలో ఫెన్షన్ కూడా ఒకటవ తారీకు వచ్చే పరిస్థితి లేదని జిల్లా జేఏసీ చైర్మన్ ఏపీ ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ తెలిపారు.బుధవారం గాంధీనగర్ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన జిల్లా పెన్షనర్స్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అనేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తున్నప్పటికీ ఉద్యోగుల పెన్షనర్ల పరిస్థితి నానాటికి తీసుకట్టుగా ఉందని, వారికి సంబంధించిన పిఆర్సి బకాయిలు డిఏ బకాయిలు కేవలం నోటి మాటలకే పరిమితం అయ్యాయని ఇంతవరకు కార్యరూపం దాల్చలేదని తెలిపారు. మరో అతిథిగా విచ్చేసిన పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై గత నెలలో కలెక్టర్లకు మరియు ప్రజా ప్రతినిధులకు రాష్ట్రవ్యాప్తంగా వినతి పత్రాలు అందజేశామని సమస్యలన్నీ అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహాలకు పెన్షనర్ల సంఘం వినతిపత్రాన్ని సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెన్షనర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కె.దాలి నాయుడు అధ్యక్షత వహించారు. పెన్షనర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్ కోశాధికారి శర్మ,అసోసియేషన్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.నారాయణరావు, ఎన్జీవో నగర్ శాఖ కోశాధికారి నజురుద్దీన్, పెన్షనర్ల నాయకులు మహానంది, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఈ-పెహెచాన్ కార్డు పొందటం మరింత సులభం

విశాలాంధ్ర-విజయవాడ : బీమా దారులు తమ ఈ-పెహచాన్ కార్డును ఎలాంటి ఇబ్బంది లేకుండా పొందేందుకు వీలుగా ఈఎస్‌ఐసి ఐపి పోర్టల్ ఇంటర్‌ఫేస్‌లో ఈ-పెహచాన్ కార్డుని డౌన్‌లోడ్ చేసుకోవడానికి లింక్ ఏర్పాటు చేయటం జరిగిందని, కార్మిక రాజ్య బీమా సంస్థ ఇంచార్జ్ రీజనల్ డైరెక్టర్ వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎస్‌ఐసి చట్టం 1948 కింద అందుబాటులో ఉండే వివిధ ప్రయోజనాలను పొందేందుకు బీమాదారులు కార్డును ప్రింట్ చేసుకుని, దానిమీద నిర్దేశించిన భాగంలో తమ కుటుంబ ఫోటోను అతికించి దాని మీద సంబంధిత యాజమాన్యాలు లేక ఈఎస్‌ఐసి అధికారుల ద్వారా ధృవీకరింపచేసుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

టిడ్కో, జగనన్న ఇళ్ల సాధనకై...

సమైక్య పోరాటానికి సిద్ధం కావాలి

-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- లబ్దిదారులను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు ఆరోపణ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : టిడ్కో, జగనన్న లబ్దిదారుల ఇళ్ళ సాధనకై సమైక్య పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో టిడ్కో, జగనన్న ఇళ్ల లబ్దిదారులకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్‌లో బుధవారం సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జగనన్న ఇళ్ళ లబ్దిదారుల నుండి డబ్బులు కట్టించుకొని 4సంవత్సరాలు అయిన నేటికి ఇళ్ళు ఇవ్వలేదన్నారు. ఈ అంశంపై ఇదే విషయం రాజకీయ పార్టీలు పోరాటం చేస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అంటూ టిడ్కో ఇళ్లకు అక్కడక్కడ రంగులు వేస్తూ అని తాత్సరం చేస్తుందని విమర్శించారు. రూ.25 వేలు, రూ.50వేలు, లక్ష రూపాయలు కట్టి ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలకు మాత్రం నివసించడానికి పెద్దపెద్ద బంగ్లాలు పేదవారి ఇళ్ళ కోసం బాత్రూం అంత జగాతో ఇళ్ళను నిర్మాణం చేయటం దుర్మార్గమన్నారు. జగనన్న ఇళ్ల విషయంలో ప్రభుత్వం ఇచ్చే లక్షా ఎనభైవేల రూపాయలతో ఇళ్ళు పూర్తి అవ్వదన్నారు. గ్రామాలలో నివసించే వారికి 3సెంట్లు, పట్టణాలలో నివసించే వారికి 2 సెంట్లు, పేదవారికి శాశ్వతంగా మేలు చేసే విధంగా మంచి ఇళ్ళు కేటాయించాలని కోరారు. జగనన్న కాలనీల నిర్మాణంలో భారీ ఎత్తున కుంభకోణం జరిగిందని వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి వ్యాఖ్యానించటాన్ని ప్రస్తావించారు. జగనన్న ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక, సిమెంటు ఉచితంగా ఇవ్వటంతో పాటు ఇంట నిర్మాణానికి కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడ్కో జగనన్న ఇళ్ళ సాధనకై అన్ని పార్టీలు ప్రజాసంఘాలతో సమైక్య పోరాటాలకు శ్రీకారం చుట్టాలని పిలుపు నిచ్చారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ చంద్రబాబు టిడ్కో, జగనన్న ఇళ్ళ శాశ్వత పరిష్కారం కోసం 25 వేల మందికి ఇవ్వగలిగే ప్లాన్ తయారుచేసి అందులో ఫస్ట్ ఫేజ్‌లో 12,500ల మందికి స్థలం సేకరణ చేసి, శంఖుస్థాపన చేసి అందులో 6,576 మందికి ఇళ్ళ నిర్మాణం చివరి రోజుకు 90శాతం పూర్తి చేశారు. అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహకరించకపోవటం, ఆరు నెలలు ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల టీడీపీ ప్రభుత్వం లబ్దిదారులకు ఇవ్వలేకపోయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి నాలుగేళ్లు అయినా నేటికి పూర్తి చేయలేదు. పేదవారికి ఇళ్ళ సాధనకోసం కమ్యూనిస్టు పార్టీ చేపట్టే ఉద్యమాలకు తెలుగుదేశం తరుపున సంఘీభావం తెలిపారు. సీపీఎం రాష్ట్ర నాయకులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత టిడ్కో జగనన్న ఇళ్ళు ప్రచార సాధనగా మారిందన్నారు. నగరంలో టిడ్కో ఇళ్ల కోసం రూ.2లక్షల కట్టిన వారు కూడా ఉన్నారని తెలిపారు. ఏ ఒక్కరికి ఇళ్ళు కేటాయించలేదని తెలిపారు. ఇప్పుడు బ్యాంకు వాళ్లు వడ్డీతో సహా అసలు ఈఎంఐలు చెల్లించాలని నోటీసులు పంపుతున్నారని చెప్పారు. అద్దెలు కట్టుకుంటూ బ్యాంకు రుణాలు ఎలా కట్టగలని ప్రశ్నించారు. రాబోయే రోజులలో సిపిఐ చేసే టిడ్కో, జగనన్న ఇళ్ళ పోరాటానికి సీపీఎం మద్దతు ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కమ్యునిస్టు పార్టీ అనేక పోరాటాలు తనకు ఎంతో స్ఫూర్తినిస్తాయని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాజశేఖరరెడ్డి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. సీపీఐ ఎన్టీఆర్‌జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఉగాది కి పేదలకు ఇళ్లు ఇస్తామని నేటి ఇవ్వకుండా సీఎం జగన్ మాట తప్పారన్నారు. 700 కోట్లు ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బకాయిలున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి పనితీరుపై ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు అర్థమయిందన్నారు. కమ్యునిస్టు పార్టీ 2020 నుండే ఇళ్ల కోసం పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. ఐక్య పోరాటాలు ద్వారానే ఇళ్ల మంజూరు సాధ్యమని, పేదలకు ఇళ్ల సాధించే వరకు సీపీఐ పెద్దయెత్తున ఉద్యమం చేపట్టేందుకు సిద్ధంగా వుందన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ జగనన్న ఇళ్లు నగరానికి చాలా దూరంలో ఉన్నాయని చెప్పారు. ఇళ్లు పూర్తి చేసి ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వామపక్షాల ఉద్యమానికి తాము కలిసి వస్తామన్నారు. సభాధ్యక్షులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ టిడ్కో, జగనన్న ఇళ్లు కేటాయించే వరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పేదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు నాయకులు ఎస్కే. అజాజ్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కె.వి.భాస్కరరావు, తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, కొట్టు రమణారావు, అప్పురుబోతు రాము, తూనం వీరయ్య, ఈమని దాము, కొడాలి ఆనందరావు, ఓర్సు భారతి, దోనేపూడి సూరిబాబు, దుగ్గిరాల సీతారావమ్మ, పగిడి కత్తుల రాము, గాదు దుర్గారావు, ఎస్.కె.సుభానీ, కాళ్ళ చిన్నప్ప, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, దాసిన నారాయణరావు, గూడేల జనార్ధన్, బత్తుల తిరుపతయ్య, బెవర శ్రీనివాసరావు, కాళ్ళ విజయ్, ఎస్.కె.నజీర్, ప్రత్తిపాటి రాజు, ఎస్.కె.అలీ, డి.పుష్ప, బి.శాంత, కె.ఆర్.ఆంజనేయులు, సింగరాజు సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ నాగరాజన్ సత్యాగ్రహ నిరాహార దీక్షకు సీపీఐ సంఘీభావం

సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గాంధీ నాగరాజన్ సత్యాగ్రహ నిరాహార దీక్షకు సంఘీభావంగా సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ప్రజాస్వామ్య వ్యతిరేక దాడి వైఖరిని నిరసిస్తూ భారత రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరహార దీక్షలో పెద్దలతో పాటుగా బాల బాలికలు పాల్గొనటం సీపీఐ నగర సమితి తరుపున అభినందించారు. భారత రాజ్యాంగంలో ఎలా మాట్లాడాలి, ఏమి మాట్లాడాలి, ఏమి మాట్లాడకుడదో స్పష్టంగా మన రాజ్యాంగంలో ఉందని, ఈ రోజు ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తోన్నారు. గత ఐదు శతాబ్దాల క్రితం నెహ్రూ, ఇందిరా గాంధీ ప్రభుత్వ హయాంలో పార్లమెంటు, అసెంబ్లీ లోనూ ప్రజావ్యతరేక నిర్ణయాల పట్ల సిపిఐ గా మా అభిప్రాయాలను, విమర్శలను, సూచనలను తెలపగ మమ్ములను గౌరవించి దేశ అభివద్ధికోసం కలుపుకు వెళ్లిన సంగతిని గుర్తు చేసారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నువ్వు ఏమి తినాలి, ఏమి కట్టు కోవాలి నిర్ణయం చేసే నియంతృత్వ పద్ధతిలో అనుసరిస్తూ వుందన్నారు. పార్లమెటులో ప్రశ్నించినందుకు ఆంక్షలు విధించి, రాహుల్ గాంధీని అనర్హత ప్రకటించారని, జ్యుడిషరి పై పెత్తనం చేస్తున్నారన్నారు. దేశంలో గాంధీ కుటుంబం దశాబ్దాలపాటు చేసిన సేవలు, త్యాగాలను, (కొన్ని విభేదించిన) గుర్తు పెట్టకోవాల్సిన అవసరం వుందన్నారు. ఓటు మంచి వ్యక్తులకే వేయాలని, ప్రజలలో చైతన్యం రావాలన్నారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు,, దొనేపుడి సూరిబాబు, బెవర శ్రీనివాసరావు, ఎస్.కె .అలీ సంఘీభావం తెలిపిన వారిలో వున్నారు.

పేదల పెన్నిధి జగ్జీవన్ రామ్ : పేర్ని నాని

విశాలాంధ్ర-తిరువూరు: దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ పేదల సంక్షేమానికి నిరంతరం కృషిచేశారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. స్థానిక వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనితో కలిసి ఆయన పాల్గొన్నారు. జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తిరువూరు నగర పంచాయతీ చైర్ పర్సన్ గతం కస్తూరిబాయి, వైస్ చైర్ పర్సన్ లు వెంకటేశ్వరి, విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ నాగ నర్సిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు ఎర్రమల రామచంద్ర రెడ్డి, ఎంపీపీ గద్దల భారతి పాల్గొన్నారు.

ఘనంగా నవమి వార్షికోత్సవం

విశాలాంధ్ర-వీరులపాడు: చౌటపల్లి గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి నవమి వార్షికోత్సవము సందర్భంగా పూజా కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. గ్రామస్తుల మరియు దేవాలయ కమిటీసహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కంచి అంత్యక్రియలు పూర్తి

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరులో మృతి చెందిన మార్కెట్ మాజీ చైర్మన్ కంచి రామారావు అంత్యక్రియలు బుధవారం జరిగాయి. పట్టణంలో ఆయన మృతదేహాన్ని ప్రత్యేక వాహనంలో అంతిమయాత్ర నిర్వహించి, స్వర్గపురి స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ పిలుపుమేరకు వ్యాపారులు దుకాణాలన్నీ మూసివేసి సంతాపం తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

వాత్సల్య పథకానికి దరఖాస్తులు

విశాలాంధ్ర-తిరువూరు: అనాథ బాలలకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మిషన్ వాత్సల్య పథకాన్ని ప్రవేశపెట్టిందని తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి జీ సత్యవతి తెలి పారు. తల్లిదండ్రులు ఇరువురు లేదా ఒకరు మరణించిన కుటుంబంలోని పిల్లలు, అనాథ బాలలు, పాక్షిక అనాధలు, విడాకులు పొందిన తల్లిదండ్రుల పిల్లలు, ప్రకృతి వైపరీత్యాలకు గురైన బాలలు, బాల కార్మికులు, యాచకులు, బాల్య వివాహ బాధితులు, హెచ్ఐవీ తదితర ప్రాణాంతక వ్యాధుల బారిన పడిన పిల్లలకు నెలకు రూ 4వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం అందించనుందని సీడీపీవో తెలిపారు. ఈ నెల 18వ తేదీ లోపు అన్ని ధృవపత్రాలతో తిరువూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు.

దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, భవానీపురం, ఏపి హౌసింగ్ బోర్డు కాలనీ, ప్లాట్ నెం. 37/4లు కాపురస్తులు **కారుమూరి శ్యామ్ రవికుమార్ గారి కుమారుడు కారుమూరి ప్రియదర్శన్,** ఈ అడ్రస్‌లో నివశించుచున్నాను. జిరాక్స్ నిమిత్తం ఒరిజనల్ **దస్తావేజు నెం.4655/2016ను, సవరణ దస్తావేజు నెం. 5017/2017ను, సేల్‌డీడ్ నెం : 5235/2005ను,** ఇతర పేపర్లు ఒక కవరు నందు పెట్టుకుని పంజా సెంటర్ వైపు నుండి చిట్టినగర్ వైపు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యంలో పై తెలిపిన దస్తావేజులు ఇతర పేపర్లు ఎక్కడో జారి పడిపోయినవి. ఎంత వెతికిన దొరకలేదు. కావున ఎక్కడైనా దొరికిన పై అడ్రస్సుకు గానీ, ఫోన్ నెంబరు గానీ తెలియపరచగలరు.

కె.ఎస్. రవికుమార్
సెల్ : 7396591039

దేశంలో సెన్సార్ బోర్డు ఉందా?

-మహిళా సమాఖ్య కార్యశాలలో జీ ఈశ్వరయ్య

విశాలాంధ్ర-విజయవాడ : సామ్రాజ్య వాద విష సంస్కృతి ప్రభావం యువతపై పడిందని, దేశ వ్యాపితంగా అశ్లీల సినిమాలు, సాహిత్యం విలయ తాండవం చేస్తూ ఉన్నాయని, యువత చెడు మార్గంలో వెళ్ళడానికి కారణం అవుతూ ఉన్నాయని అఖిల భారత విద్యార్థి సమాఖ్య పూర్వ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో స్థానిక దాసరి భవనంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణా తరగతులు నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అశ్లీల సాహిత్యం, విష సంస్కృతి, మహిళల పై ప్రభావం అంశంపై ఈశ్వరయ్య ప్రసంగించారు. అసలు దేశంలో సెన్సార్ బోర్డు ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఆడవారిని దేవతగా ఆరాధించే దేశంలో పురుషుల షేవింగ్ బ్లేడ్ మొదలుకొని, మోటార్ వాహనం వరకు స్త్రీని విలాస వస్తువుగా, మార్కెట్ సరుకుగా వ్యాపార ప్రకటనలో చూపిస్తూ కార్పొరేట్ వర్గాలు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. గతంలో అశ్లీల శృంగార సినిమాలు పెద్దలకే పరిమితం చేసి ఏ సర్టిఫికెట్ ఇచ్చే వారని కానీ నేడు ప్రతి సినిమా, సాహిత్యంలో అశ్లీలత చూపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రగతిశీల వామపక్ష భావజాలంతో ఉన్న విద్యార్థి యువజన మహిళా సంఘాలు ఇటువంటి వాటి పైన పోరాటాలు సాగించిన చరిత్ర ఉందని వివరించారు. మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని అధ్యక్షత వహించగా రాష్ట్ర నాయకులు చేరుకుమల్లి నిర్మల నిర్వహించారు.

దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర గొప్పది

-జేవీ సత్యనారాయణ, చలసాని రామారావు

దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతో గొప్పదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే వి సత్యనారాయణమూర్తి ఉద్ఘాటించారు. మహిళా సమాఖ్య రాష్ట్ర స్థాయి కార్యశాలలో ఆయన పాల్గొని భారత కమ్యునిస్టు పార్టీ కార్యక్రమం అంశంపై బోధించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనే కార్మిక, విద్యార్థి, మహిళా, రచయితల, కళాకారుల సంఘాలు ఆవిర్భావం జరిగాయని గుర్తు చేశారు. ఎన్నో పోరాటాల వల్ల సాధించుకున్న హక్కులు చట్టాలను పాలక ప్రభుత్వాలు కాలరాస్తు ఉన్నారని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ పరం చేస్తూ నిర్వీర్యం అవుతూ ఉన్నాయని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం చీలిక వల్ల అనేక నష్టాలు జరిగాయని, నేటి దేశ సామాజిక పరిస్థితుల్లో నక్సల్ ఉద్యమం విఫలం అయిందని ఈ తరుణంలో కమ్యూనిస్టుల పునరేకీకరణ జరగాలని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చలసాని రామారావు పాల్గొని స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టు మహిళల పాత్రపై బోధన చేశారు. స్వాతంత్ర్య సమరంలో ముస్లింలు మహిళల పాత్ర ఉందని, దానిని నేటి ఫ్యాసిస్టు పాలకులు తప్పుడు ప్రచారం చేస్తూ ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు నేతృత్వం వహించారు.

అభ్యుదయ గీతాలపై శిక్షణ:

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడ దాసరి భవనంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా ఏపి ప్రజా నాట్యమండలి రాష్ట్ర కోశాధికారి అర్ పిచ్చయ్య పాల్గొని మహిళలకు అభ్యుదయ విప్లవ గీతాలాపనలో శిక్షణ నిచ్చారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

17, 18 డివిజన్లలో జగజీవన్‌రావు జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్థానిక చలసానినగర్‌లోని సిద్దెం కృష్ణారెడ్డి భవన్ వద్ద భారత కమ్యూనిస్ట్ పార్టీ 17,18 డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్గజీవన్‌రావు 115వ జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నగర దళిత హక్కుల పోరాట సమితి అధ్యక్షులు 17,18 డివిజన్ల సీపీఐ ఇంచార్జీ సంగుల పేరయ్య ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్గజీవన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 18వ సీపీఐ కార్యదర్శి అంబడిపూడి మోహన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ సీపీఐ సహాయ కార్యదర్శి గుంజా క్రాంతి కుమార్, కోశాధికారి పాశం ఆంజనేయులు సీనియర్ నాయకులు జెల్డి చిన్నారావు, షేక్ నజీర్, మహంకాళి జగన్నాధం గుంజా గోపాలం, షేక్ బాబులాల్, 17వ డివిజన్ కోశాధికారి కుంభా దుర్గారావు, నాయకులు దారా మల్లేశ్వరరావు ఉస్తేల రాహేల్‌బాబు, దారా దాసు, మేడిబోయిన వెంగళరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ప్రస్థానంలో 'అరసం'కు 80 ఏళ్లు

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ - అరసం ఎన్టీఆర్ ప్రథమ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ : తెనాలి కేంద్రంగా 1943 లో ఆవిర్భవించిన అభ్యుదయ రచయితల సంఘం (అరసం) సాహితీ సాంస్కృతిక ప్రస్థానంలో ఎనభై ఏళ్లు పూర్తి చేసుకుందని అనేక మంది మేధావులు దానికి నాయకత్వం వహించారని సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ అన్నారు. అరసం ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ బుధవారం సాయంత్రం స్థానిక విశాలాంధ్ర కార్యాలయం చంద్రం బిల్డింగ్స్ లోని సాహిత్య గ్రంథాలయం నందు జరిగింది. తొలుత భారత దేశం నా మాతృ భూమి ప్రతిజ్ఞ రూపకర్త అమరులు పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవితం సాహిత్యం పై అరసం వెలువరించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న వల్లూరి ప్రసంగిస్తూ ఇటీవల తెనాలిలో అరసం రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరిగిందన్నారు. గురజాడ, కందుకూరి, శ్రీశ్రీ, తాపీ ధర్మారావు, పులుపుల వెంకట శివయ్య , తుమ్మల వెంకట రామయ్య, సి రాఘవాచారి, ముత్యాల ప్రసాద్ వంటి వాళ్ళ స్ఫూర్తితో ప్రగతిశీల అభ్యుదయ సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని సూచించారు. ఆగస్ట్ 20 నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో అరసం జాతీయ మహాసభలు జరుగనున్నాయని అన్నారు. అరసం రాష్ట్ర కమిటీ సభ్యులు జీ ఓబులేసు, శరత్ చంద్ర జ్యోతి మాట్లాడుతూ యువ కవులు రచయితలను తయారు చేయడంలో అరసం కీలక పాత్ర పోషించాలని అన్నారు. సామాజిక సమస్యలకు అద్దం పట్టే సాహిత్యం రావాలని అభిలాషించారు. నేటి పాలకులు రచయితలు జర్నలిస్టులు హేతువాదులు, ప్రశ్నించే మేధావులు, కళాకారులపై దాడులు జరుగుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సాహిత్య అకాడమి తెలుగు సలహా మండలి సభ్యులుగా ఎంపికైన వల్లూరి శివ ప్రసాద్‌ను దుస్సాలువాతో సత్కరించారు. విరసం నాయకులు అరసవిల్లి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షులు చలపాక ప్రకాష్ లు ఆత్మీయ సందేశం ఇచ్చారు.

ఎన్‌టిఆర్ జిల్లా కమిటీని ఎంపిక

గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి మాధవరావు, అధ్యక్షులు గా కొప్పర్తి రాంబాబు, ప్రధాన కార్యదర్శి గా పరుచూరి అజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మోదుమూడి మురళి సరికొండ నరసింహ రాజు,కార్యదర్శిగా మోతుకూరి అరుణ కుమార్, రేపాక రఘునందన్, కార్యవర్గ సభ్యులుగా యడ్ల కృష్ణ కిషోర్,ఆర్ పిచ్చయ్య, స్నిగ్ధ మాధవి,టి యోగిత,ఎస్.వెంకట సుబ్బయ్యలు ఉన్నారు. వీరిలో రాష్ట్ర కార్యవర్గంలోకి కొత్తగా సరికొండ నరసింహరాజు, రేపాక రఘునందన్‌లను తీసుకున్నారు. నూతన కమిటీని విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ కుమార్ అభినందించారు.

మిక్ కళాశాల ప్రిన్సిపల్ గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల సమీపంలోని మిక్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ బుధవారం తెల్లవారుజామున మూడు గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. తెల్లవారుజామున ఒక్కసారిగా గుండెపోటు వచ్చిందని తెలపడంతో కుటుంబ సభ్యులు నందిగామ పట్టణంలోని కెఎంఆర్ హాస్పిటల్‌కి తరలించగా తీవ్రమైన గుండెనొప్పితో మృతి చెందారు. శ్రీనివాస్‌కు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లికి చెందిన శ్రీనివాస్ ఉద్యోగ రీత్యా నందిగామలో స్థిరపడ్డారు.

ఠాగూర్ గ్రంధాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్) : ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో డాక్టర్ బాబూ జగ్గజ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి జగజ్జీవన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు ద్వితీయ శ్రేణి గ్రంథ పాలకురాలు జి.ఉమారాణి, కె.రాంబాబు రికార్డ్ అసిస్టెంట్, గోపాలరావు, ఫణి బాబు,దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, కీర్తిశేషులు డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా స్థానిక రామవరప్పాడు రింగ్ సెంటర్‌లో బుధవారం కలెక్టర్, ఎమ్మెల్యేలు వీ.శ్రీనివాసరావు, ఎం.విష్ణువర్ధన్, సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీ.జయలక్ష్మి, కమీషనర్ కే.హర్షవర్ధన్ బాబు జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ కమీషన్ మెంబర్ కే.పుల్లారావు, ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ పీ.గౌతమ్‌రెడ్డి, టిడ్కో నోడల్ ఆఫీసర్ కే.విజయకుమార్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, జెడ్పీటీసీ సువర్ణరాజు, ఎంపీపీ ప్రసన్నకుమారి, ఎంపీటీసీ డీ.రత్నం, సర్పంచ్ వీ.శ్రీదేవి, పీ.ఆదిలక్ష్మి, సరోజ గ్రేస్ పాల్గొన్నారు.

వీరులపాడులో...

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 115వ జయంతి సందర్భంగా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జుజ్జూరు గ్రామ సర్పంచ్ రామావత్ కోటీ మాట్లాడుతూ బాబుజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పిఎసిఎస్ అధ్యక్షుడు పూలా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రావుకు భారతరత్న ఇవ్వాలి

భారతావనికి విశేష కృషి చేసి తన సేవలను అందించినందుకు గుర్తింపుగా బాబుజగ్జీవన్‌రావు కు భారతరత్న ఇవ్వాలని మహాజన సోషలిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా కో- కన్వీనర్ మందా పిచ్చయ్య డిమాండ్ చేశాడు. భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ 115వ జయంతి సందర్భంగా బుధవారం వీరులపాడు, అల్లూరు గ్రామాలలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాల వేచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరులపాడు మండల వైస్ ఎంపీపీ వేమూరి ఆదం,అద్దంకి నవీన్,అద్దంకి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF II SPECIAL MAGISTRATE AT : VIJAYAWADA
CC.336/2015
Between:
1. Cherukuri Ramesh (died)
2. Cherukuri Kiran
3. Cherukuri Indira
4. Seekuri Saritha @ Cherukuri Saritha
3&4 Rep. by their GPA holder
Cherukuri Kiran 2nd Complainant herein - Complainant
AND
Gainedy Vijaya Bhaskar - Accused
To,
Gainedy Vijaya Bhaskar S/o Papa Rao Hindu Aged about 49 years residing at D.No 43-124-17, Maseed street, New Ajit Singh Nagar, Vijayawada-15.
The above-named complainant filed the above complaint against you under S.138 of N.I Act and the warrant is pending against you. The said case was posted to 10.04.2023 for your appearance you have to attend at 10.30 AM on that day before the above said Hon'ble court Inperson or through Advocate, failing which the above petition will be decided on merits.
(BY ORDER OF THE COURT)
CH. AJAY KUMAR, B.COM., B.L., ADVOCATE, HIGH COURT OF A.P. JADAGAMVARI STREET, SURYARAOPET, VIJAYAWADA-520 002. ph : 2432345 (0)
Vijayawada, CELL: 98481-28444 E.mail:
Dt: 05-04-2023 adv.chalasani@gmail.com

NOTICE
IN THE COURT OF II SPECIAL MAGISTRATE AT : VIJAYAWADA
CC.121/2015
Between:
1. Cherukuri Ramesh (died)
2. Cherukuri Kiran
3. Cherukuri Indira
4. Seekuri Saritha @ Cherukuri Saritha
3&4 Rep. by their GPA holder
Cherukuri Kiran 2nd Complainant herein - Complainant
AND
Gainedy Vijaya Bhaskar - Accused
To,
Gainedy Vijaya Bhaskar S/o Papa Rao Hindu Aged about 49 years residing at D.No 43-124-17, Maseed street, New Ajit Singh Nagar, Vijayawada-15.
The above-named complainant filed the above complaint against you under S.138 of N.I Act and the warrant is pending against you. The said case was posted to **10.04.2023** for your appearance you have to attend at 10.30 AM on that day before the above said Hon'ble court Inperson or through Advocate, failing which the above petition will be decided on merits.
(BY ORDER OF THE COURT)
CH. AJAY KUMAR, B.COM., B.L., ADVOCATE, HIGH COURT OF A.P. JADAGAMVARI STREET, SURYARAOPET, VIJAYAWADA-520 002. ph : 2432345 (0)
Vijayawada, CELL: 98481-28444 E.mail:
Dt: 05-04-2023 adv.chalasani@gmail.com

NOTICE
IN THE COURT OF SPECIAL MAGISTRATE AT VIJAYAWABA
CC : 122/2015
Between:
1. Cherukuri Ramesh (died)
2. Cherukuri Kiran
3. Cherukuri Indira
4. Seekuri Saritha @ Cherukuri Saritha
3&4 Rep. by their GPA holder
Cherukuri Kiran 2nd Complainant herein - Complainant
AND
Gainedy Vijaya Bhaskar - Accused
To,
Gainedy Vijaya Bhaskar S/o Papa Rao Hindu Aged about 49 years residing at D.No 43-124-17, Maseed street, New Ajit Singh Nagar, Vijayawada-15.
The above-named complainant filed the above complaint against you under S.138 of N.I Act and the warrant is pending against you. The said case was posted to **10.04.2023** for your appearance you have to attend at 10.30 AM on that day before the above said Hon'ble court Inperson or through Advocate, failing which the above petition will be decided on merits.
(BY ORDER OF THE COURT)
CH. AJAY KUMAR, B.COM., B.L., ADVOCATE, HIGH COURT OF A.P. JADAGAMVARI STREET, SURYARAOPET, VIJAYAWADA-520 002. ph : 2432345 (0)
Vijayawada, CELL: 98481-28444 E.mail:
Dt: 08-04-2023 adv.chalasani@gmail.com

కోర్టు నోటీసు
IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAYAPETA, KRISHNA DT, A.P.
I.A.No.240/2022 in OS 159/2022
Between :
Jonnalagadda Chitti Babu, S/o. Narasimha Rao, Vykuntapuram (V), Amaravathi (M), Guntur (Dt) - Plaintiff
And
1. Yarlagadda Sambasiva Rao, S/o. Rama rao,
2. M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD. - Respondents/ Defendents
To,
R1 : *Yarlagadda Sambasiva Rao,* S/o. Rama Rao, R/o. D.No. 31-17-11, Duvvada, Vadlapudi, Kurmannapalem, Visakhapatnam.
R2 : M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD. Rep by its Managing Director K. Surendrababu, R/o. D.No. 59A-10-1/5, Near Kasa TVS Show Room, Chandalok Complex, K.P. Nagar, Vijayawada, NTR Dist.
పై నంబర్లు గల దావాలో మీరు ఇరువురికి శ్రీ కోర్టు ద్వారాను, మరియు రిజిష్టరు పోస్టుద్వారాను శ్రీ కోర్టు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కావాలని కాలయాపన చేసిన కారణమున శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై **ది.10-4-2023వ** తేదీకై వాయిదా వున్నది. సదరు తేది **ఉదయం 10.30గంటలకు** మీరు స్వయముగాగాని, మీ ప్లీడరుగారి ద్వారాగాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల దావా తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయటమైనది.
వాయిదా తేది : 10-4-2023 జగ్గయ్యపేట
(By Order of the Court)
బొందలపాటి రామకృష్ణారావు, బి.ఎస్సి, ఎల్.ఎల్.బి.
కట్టా కిరణ్ కుమార్, అడ్వకేట్, నందిగామ
నరసింహారెడ్డి, అడ్వకేట్, జగ్గయ్యపేట

కోర్టు నోటీసు
IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAYAPETA, KRISHNA DT, A.P.
I.A.No.240/2022 in OS 159/2022
Between :
Jonnalagadda Chitti Babu, S/o. Narasimha Rao, Vykuntapuram (V), Amaravathi (M), Guntur (Dt) - Plaintiff
And
1. Yarlagadda Sambasiva Rao, S/o. Rama rao,
2. M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD. - Respondents/ Defendents
To,
R1 : *Yarlagadda Sambasiva Rao,* S/o. Rama Rao, R/o. D.No. 31-17-11, Duvvada, Vadlapudi, Kurmannapalem, Visakhapatnam.
R2 : M/s. HIMASRI HOUSING PROJECTS PVT. LTD. Rep by its Managing Director K. Surendrababu, R/o. D.No. 59A-10-1/5, Near Kasa TVS Show Room, Chandalok Complex, K.P. Nagar, Vijayawada, NTR Dist.
పై నంబర్లు గల I.A.లో మీరు ఇరువురికి శ్రీ కోర్టు ద్వారాను, మరియు రిజిష్టరు పోస్టుద్వారాను శ్రీ కోర్టు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కావాలని కాలయాపన చేసిన కారణమున శ్రీకోర్టు వారి ఆర్డరు ప్రకారము ఈ పేపరు ప్రచురణ ద్వారా మీ నోటీసుకై **ది.10-4-2023వ** తేదీకై వాయిదా వున్నది. సదరు తేది **ఉదయం 10.30గంటలకు** మీరు స్వయముగాగాని, మీ ప్లీడరుగారి ద్వారాగాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున పై నెంబరు గల I.A. తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయటమైనది.
వాయిదా తేది : 10-4-2023 జగ్గయ్యపేట
(By Order of the Court)
బొందలపాటి రామకృష్ణారావు, బి.ఎస్సి, ఎల్.ఎల్.బి.
కట్టా కిరణ్ కుమార్, అడ్వకేట్, నందిగామ
నరసింహారెడ్డి, అడ్వకేట్, జగ్గయ్యపేట